V6 NEWS వెలుగు

[www.website.com] P.N Hyderabad 15-Nov-18

# కుక్ ఫెస్ట్



అందరి అభిరుచులూ మారుతున్నాయ్! అట్లనే ఇప్పటి చిరుతిళ్లూ మారిపోయాయ్. పిల్లలు పిజ్జాలు, పెద్దలు రోల్స్ కావాలనే రోజులివి. ఇంకా పాయసాలు, ప్రసాదాలు, గుగ్గిళ్లు అంటే ఎవరు ఇష్టపడతారు. అందుకే కొత్త రుచులు ట్రై చేయండి బామ్మగారూ అంటున్నారు వెస్టిన్ హోటల్ వాళ్లు.

జీవితానికి విశ్రాంతి లేదు. ఆఖరి శ్వాస వరకూ ఏదో ఒక పని చేస్తూనే ఉండాలి. శక్తికి మించి చేయలేని వృద్ధులు ఎక్కువగా ఎంచుకునేది ఇంటిపనే. ఆడవాళ్లయితే వంటపని. ఇంటికి సాయపడదామని ఏదో ఒకటి వండితే ఎవరూ ఇష్టపడకపోతే సమయమే కాదు, ఆహార పదార్థాలూ వేస్టే. ఈ వేస్టేజ్ లేకుండా ఓల్డేజ్‌లో కొత్త రుచులు వండటం ఎలాగా నేర్పించారు. 'అన్‌ముక్త్ ఫెస్టివల్' పేరుతో నిర్వహించిన ఈ కుక్ ఫెస్ట్‌లో 15 మంది వృద్ధ మహిళలు పాల్గొన్నారు. ప్రొఫెషనల్ షెఫ్‌తో కలిసి వంటలు వండుతూ సరదాగా కొత్త రుచులు వండటం ఎలాగో నేర్చుకున్నారు.



విశాలమైన కిచెన్‌లో అన్ని వసతులూ ఇచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒకరికి తెలిసిన అనుభవాన్ని మరొకరితో పంచుకుంటూ కొత్త రుచుల కథలెన్నో చెప్పుకున్నారీ బామ్మలు. హైటెక్ సిటీలోని ద వెస్టిన్ హైదరాబాద్ మైండ్‌స్పేస్ హోటల్‌లో ఉత్సాహంగా ముగిసిందీ వేడుక. ఇంట్లో రోజువారీగా వండే వంటలు, సంప్రదాయ పండుగల నాటి తీపి రుచులు కాకుండా కొంచెం కొత్తగా ఇంకొంచెం రుచిగా ఉండే ఐటమ్స్‌ని ట్రై చేసిన బామ్మలు భలే ఛాన్సులే అంటూ వయసుని మరిచిపోయి వంటల్లో మునిగిపోయారీ కుకింగ్ ఫెస్టివల్‌లో.







